

ఏసీపీకి పుష్పగుచ్ఛం ఇస్తున్న కార్పొరేటర్ మరుపల్ల రవి, సభ్యులు

# ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా నాయకుడు మసూద్

- ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి
- బీఆర్‌ఎస్ గెలుపే ధ్యేయంగా ముందుకెళ్లాలి
- బీఆర్‌ఎస్ మైనార్టీ విభాగం జిల్లా నేత మసూద్

వరంగల్‌చౌరస్తా, అక్టోబర్ 29: వచ్చే నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ గెలుపే ధ్యేయంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని బీఆర్‌ఎస్ మైనార్టీ విభాగం జిల్లా నాయకుడు మసూద్ పిలుపునిచ్చారు. వరంగల్ 36వ డివిజన్ అధ్యక్షుడు వెల్పుగొండ యాకయ్య ఆధ్వర్యంలో ఆదివారం డివిజన్ పరిధిలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డివిజన్ ప్రజల కష్టాలు తీర్చడానికి కోట్లాది రూపాయల నిధులు కేటాయించి, మౌలిక వసతులు కల్పించిందన్నారు. ఈ విషయాన్ని కార్యకర్తలు ప్రజలకు వివరించాలని కోరారు. డివిజన్ పరిధిలోని బూత్‌ల పూర్తి సమాచారంపై సంబంధిత బూత్ కమిటీల సభ్యులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రతి వంద మంది ఓటర్లకు ఒకరు చొప్పున నిత్యం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని కోరారు. సమావేశంలో డివిజన్ కమిటీ ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్ గెలుపునకు ప్రచారం**

కరీమాబాద్: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరుతూ 32వ డివిజన్‌లో నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ బీఆర్‌ఎస్ అభ్యర్థి నన్నపునేని నరేందర్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పల్లం రవి, డివిజన్ అధ్యక్షుడు పొగాకు సందీప్, నాయకులు ఎంఏ జబ్బార్, నాగపురి సంజయ్‌బాబు, బత్తుల కుమార్, తరాల రాజమణి, దస్తగిరి, నాగమణి, కళావతి పాల్గొన్నారు.



32వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

## 'నిబంధనల మేరకే ఉత్సవాలు నిర్వహించాలి'

పోచమ్మమైదాన్, అక్టోబర్ 29: ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నిబంధనలు పాటిస్తూ నరకాసురవధ ఉత్సవాలు నిర్వహించుకోవాలని మట్టెవాడ ఏసీపీ బోనాల కిషన్ సూచించారు. నరకాసుర ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి ఆధ్వర్యంలో ఏసీపీని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి ఉత్సవాల నిర్వహణపై వినతిపత్రంతోపాటు పుష్పగుచ్ఛం అందజేశారు. నవంబర్ 11న 70 ఫీట్లతో తయారు చేసిన నరకాసురుడి విగ్రహాన్ని పటాకులతో దహనం చేస్తామని తెలిపారు. బందోబస్తు చేపట్టాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో మరుపల్ల గౌతమ్, దూడ కొమురెల్లి, ఎం శివ, తవుటం నర్సింహ, కొమ్ము, మంద పవన్ ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ సేవలు అందించాలి



చొక్కాలు పంపిణీ చేస్తున్న గోపీచంద్

పోచమ్మమైదాన్, అక్టోబర్ 29: ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా పేదలకు సహాయ సహకారాలు అందించాలని, అప్పుడే పుణ్యం లభిస్తుందని శివానంద గురుకల్ప ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ త్రిపురనేని గోపీచంద్ అన్నారు. ములుగురోడ్డులోని సప్తధామంలో పైడిపల్లి, ఆరెపల్లి, ములుగురోడ్డులో 150 మంది ఆటో డ్రైవర్లకు చొక్కాలు పంపిణీ చేశారు. ధర్మమార్గంలో ఉన్న వారికి భగవంతుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. కార్యక్రమంలో బండారు సాయినారాయణ, గందె ఉమాశంకర్, రామ్‌రెడ్డి, తాటికొండ చక్రపాణి, లాయక్ అహ్మద్, వెంకటరమణ, కిశోర్ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గిర్మాజీపేట, అక్టోబర్ 29: ప్రతి వ్యక్తికి పాఠశాల చదువు ఓ తీపి జ్ఞాపకమని, ఎంత హోదాలో ఉన్నా పాఠశాలలో అడుగుపెట్టగానే పిల్లలైపోతామని రామన్నపేటలోని ఆర్యవైశ్య హైస్కూల్ 1985-86 బ్యాచ్ ఎస్సెస్సీ విద్యార్థులు అన్నారు. ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



మాట్లాడుతున్న డాక్టర్ రాజేంద్రప్రసాద్

## వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి

గిర్మాజీపేట, అక్టోబర్ 29: నగర ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని భారతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ సూచించారు. రామన్నపేటలోని కిడ్స్ హైస్కూల్‌లో వాసవీ హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు, భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఏషియన్ వాస్కులర్ దవాఖాన వారు ఆదివారం ఉచిత రక్తనాళాల(వెరికోసిన్) వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది నగర వెరికోసిన్‌తో బాధపడే రోగులకు కలర్‌డాప్లర్ పరీక్ష చేసి, మందులు పంపిణీ చేశారు. ఆపరేషన్ అవసరమైన వారికి వ్యాధి తీవ్రతను వివరించారు. కార్యక్రమంలో వాసవీ హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు తొనుపునూరి అశోక్, మాదారపు రాజేశ్వరరావు, గందె గోవిందరాజులు, వైద్య సిబ్బంది ప్రమోద, భార్గవ, హరిప్రకాశ్, మేనేజర్ రడపాక కుమార్ పాల్గొన్నారు.

# కాటన్ ఇండస్ట్రీ సమస్యలపై తొలి సమావేశం



జ్యోతిప్రజ్వలన చేస్తున్న రవీందర్‌రెడ్డి

పోచమ్మమైదాన్, అక్టోబర్ 29: కాటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, తెలంగాణ కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తొలిసారిగా సమావేశాన్ని శని, ఆదివారాల్లో హైదరాబాద్‌లో నిర్వహించారు. దేశం నుంచి జిన్నర్స్, స్పిన్నింగ్, టెక్స్‌టైల్ మిల్స్ అండ్ సీడ్ బ్రోకర్స్ సుమారు వెయ్యి మంది పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా టెక్స్‌టైల్స్ కమిషనర్ ఆఫ్ ఇండియా రూపారాణి, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్ కమ్ మేనేజింగ్ డైరెక్టర్ లలిత్‌కుమార్‌గుప్తా, ఆంధ్రప్రదేశ్ టెక్స్‌టైల్స్ మిల్స్ అసోసియేషన్ చైర్మన్ పి.కోటిరావు, కాటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు అతుల్ ఎస్.గవ్రా, ఉపాధ్యక్షుడు భూపేంద్ర సింగ్ రాజ్, వరంగల్ నుంచి తెలంగాణ కాటన్ అసోసియేషన్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కక్కిరాల రమేశ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు 2023-2024 కాటన్ సీజన్, కాటన్ ఎక్స్‌పోర్ట్స్, ఇంపోర్ట్స్, మార్కెట్ సినారె, జిన్నర్స్ సమస్యలు, పరిష్కారంపై చర్చించారు. ఈ సందర్భంగా వరంగల్ నుంచి వెళ్లిన బొమ్మినేని రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ గత రెండేళ్ల నుంచి కాటన్ ఇండస్ట్రీ పరిస్థితి బాగా లేదని, గతేడాది కంటే ఈ సంవత్సరం పది శాతం తగ్గుతుందని తెలిపారు. అలాగే, కాటన్ ఇండస్ట్రీ ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కార మార్గాలను వివరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న జన్ను సాంబయ్య

## 'ఎమ్మెల్యే పెద్దికి ఆర్‌పీఐ సంపూర్ణ మద్దతు'

నర్సంపేట, అక్టోబర్ 29: బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(ఆర్‌పీఐ) సంపూర్ణ మద్దతు ఇస్తున్నదని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జన్ను సాంబయ్య స్పష్టం చేశారు. నర్సంపేటలో ఆదివారం ఆర్‌పీఐ బొజ్జతారకం పార్టీ రాష్ట్ర స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ది గెలుపు కోసం పూర్తిస్థాయిలో పని చేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. నర్సంపేట నియోజకవర్గాన్ని పెద్ది ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి గెలుపు కోసం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ప్రచారం చేస్తామన్నారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు నక్క భిక్షపతి, రాష్ట్ర నాయకులు గాదె రాములు, బుర్రి సాంబలక్ష్మి, భూక్యా అనసూయ పాల్గొన్నారు.

# రాజకీయాలకతీతంగా పెద్దికి పట్టం కట్టాలి

- ఎమ్మెల్యే, జడ్పీ ఫ్లోర్‌లీడర్‌తోనే నాగారంలో సమగ్రాభివృద్ధి
- రైతుబంధు సమితి జిల్లా బాధ్యుడు చల్లా చెన్నకేశవరెడ్డి

నెక్కొండ, అక్టోబర్ 29: నియోజకవర్గంలోనే అత్యంత వెనుకబడిన మండలంలోని నాగారం గ్రామాన్ని ఆడబిడ్డ, జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సంపూర్ణంగా అభివృద్ధి చేశారని రైతుబంధు సమితి జిల్లా బాధ్యుడు చల్లా చెన్నకేశవరెడ్డి అన్నారు. గ్రామంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశానికి స్వతంత్ర్యం సిద్ధించిన నాటి నుంచి గ్రామస్తులు ఎంతో మంది నాయకులు, ప్రజాప్రతినిధులను వేడుకున్నా వట్టివాగుపై బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరు చేయలేదన్నారు. ఈ నేపథ్యంలో పెద్ది స్వప్న సహకారంతో ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి నాగారం-ఇంటికన్నె, పెద్దకోర్పోలు-ఇంటికన్నె గ్రామాల మధ్య ఉన్న వట్టివాగుపై బ్రిడ్జిలు, చెక్‌డ్యాం, రోడ్డు నిర్మాణానికి కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేయించి, ఈ ప్రాంత ప్రజల కలలను సాకారం చేశారన్నారు. గ్రామంలోని అన్ని కులాలు, యువ నాయకులు ఐక్యతతో మండలంలోనే నాగారం నుంచి అత్యధిక మెజార్టీని బీఆర్‌ఎస్‌కు అందించాలని కోరారు. వచ్చేది బీఆర్‌ఎస్ సర్కారేనని, గెలిచేది పెద్ది సుదర్శన్‌రెడ్డేనని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జల్లె సుదర్శన్, కె.శ్యామ్, మాజీ సర్పంచ్ శీలం వెంకన్న, ఎస్.సత్యనారాయణ, పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు వాసం సుధాకర్, యాకూబ్‌రెడ్డి, కూరపాటి నరేశ్, టి.సహదేవ్, డి.మల్లేశ్, ఎస్.రమేశ్, బి.వీరన్న, వెంకటనర్సు, ఎ.బీరయ్య, యు.కిట్టయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చల్లా చెన్నకేశవరెడ్డి

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

చెన్నారావుపేట, అక్టోబర్ 29: మండలకేంద్రానికి చెందిన ఎడ్ల రమేశ్ అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందగా, వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం బాధితుడిని పరామర్శించారు. అనంతరం రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కుండె మల్లయ్య, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు రఫీ, మాజీ జడ్పీటీసీ రాంరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాదాసి కుమారస్వామి, మండల కో ఆప్షన్ సభ్యుడు గఫార్, పార్టీ గ్రామ అధ్యక్షుడు సాంబయ్య పాల్గొన్నారు.

**మృతుడి కుటుంబానికి పరామర్శ**

నర్సంపేటరూరల్: ఇటుకాలపల్లికి చెందిన తాళ్లపల్లి శరత్ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని మోకుదెబ్బ రాష్ట్ర నాయకులు ఆదివారం పరామర్శించారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేశ్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు గోపగాని వెంకన్నగౌడ్, కార్యదర్శి దొంతి సంతోష్‌గౌడ్, ఇటుకాలపల్లి గౌడ సంఘం నాయకులు కట్ల సుధాకర్, రాజేందర్, రాము, రవీందర్, ఆనంద్, దేశిని సుదర్శన్, సురేశ్, కోల శ్యామ్, రాజు, చంద్రమౌళి, సతీశ్, రాజ్‌కుమార్, సురేశ్ పరామర్శించిన వారిలో ఉన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు